ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 22.01.2026 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. విధాన నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు వచ్చే విధంగా ప్రజా ఉద్యమాలుగా మలచిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి దక్కుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు.
2. ఆదివాసీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.
3. రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ ఎడ్యుకేషన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.
4. రాష్ట్రంలోని ఇ.ఎస్.ఐ ఆసుపత్రుల్లో డిమాండ్ కు తగ్గట్టు మందులను అందుబాటులో వుంచాలని కార్మిక సంక్షేమం, ఉపాధి కల్పనా శాఖ మంత్రి వివేక్ అధికారులను ఆదేశించారు.

గవర్నర్

విధాన నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రజా ఉద్యమాలుగా మలచిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి దక్కుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు. యోగ, స్వచ్ఛ భారత్ వంటి అంశాలను ప్రజా ఉద్యమాలుగా రూపొందించడం గొప్ప విషయమని గవర్నర్ అన్నారు. హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో పి.ఎమ్ సంసధ్ ఖేల్ మహోత్సవ్ – 2025-26ను గవర్నర్ ఈ ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి దార్శనికతతో భారత్ ను క్రీడా శక్తిగా తీర్చిదిద్దుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచుతాయని, అవి మన క్రీడాకారుల స్థాయిని అంతర్జాతీయంగా చాటుతున్నాయని గవర్నర్ అన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... నరేంద్రమోది నేతృత్వంలో క్రీడారంగం విశ్వవ్యాప్తమవుతోందని, ప్రధాని క్రీడాకారులకు వెన్నుదన్నుగా నిలిచి నడిపిస్తున్నారని కొనియాడారు. 15 రోజుల పాటు కొనసాగే కబడ్డీ, ఖోకో, క్రికెట్ తదితర క్రీడా పోటీల్లో మహిళలు, ప్రత్యేక ప్రతిభావంతులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొంటారు. బాడ్మింటన్ క్రీడా ప్రముఖులు పుల్లెల గోపీచంద్, సైనా నెహ్వాల్, క్రికెట్ క్రీడాకారులు ధృతి కేసరి, దయానంద్ డేవిడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్ పాయ్ విగ్రహానికి గవర్నర్, కేంద్రమంత్రి పూల మాలలు వేసి, నివాళులర్పించారు.

ఎమ్.ఎస్.ఎమ్

BHATTI VIKRAMARKA

ఆదివాసీల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ఆయన నిన్న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్

మండలంలోని కుమ్మరి తండా, దంతన్‌పల్లి, పులిమడుగు ప్రాంతాల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ....గిరిజనుల ఎదుగుదలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం తీసుకువచ్చినట్టు చెప్పారు.

పిటిసి నిర్మల్ జిల్లా

SEETAKKA STREET DOGS

కొన్ని గ్రామ పంచాయతీల్లో వీధి కుక్కలను విష ప్రయోగంతో చంపిన ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా తీసుకుందని, బా ధ్యులపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా అన్ని గ్రామ పంచాయతీలకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్టు మంత్రి నిన్న విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలి యజేశారు.

DESK

యాడ్ సీతక్క

ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా ములుగు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు చీరలు,వడ్డీ లేని రుణాల చెక్కులను సీతక్క ఈరోజు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి లో డబ్బులు మంజూరైన 8 మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులును మంత్రి సీతక్క అందజేశారు.

పీటీసీ ములుగు

AZAHARUDDIN SHADI MUBARAK

షాదీ ముబారక్ పథకం కింద వచ్చిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిశీలించి పూర్తి చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ తక్ష ణమే విడుదల

చేయాలని ఆయన సూచించారు. మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో ఆయన నిన్న సచివాలయంలో సమావేశం నిర్వహించారు.

DESK

రోడ్ సేఫ్టీ

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా ఆర్.టిసి బస్సు డిపోలో ప్రమాదాలు జరగకుండా, బస్సులు నడుపుతున్న 36 మంది ఆర్.టి.సి డ్రైవర్లను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఆర్.టి.సి, రవాణా శాఖ అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.టి.సి రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ 1 – ఆర్.టి.సి రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్)

రవాణా శాఖ అధికారి రాఘువేందర్ మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ 2 - రవాణా శాఖ అధికారి రాఘువేందర్)

స్ట్రింగర్ మహబూబ్ నగర్

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

DAMODARA RAJA NARASIMHA

రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సంప్రదాయ విద్యా విధానంతో పాటు, డిజిటల్ ఎడ్యుకేషన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఆయన నిన్న నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ వైద్య విద్యలో సాంకేతికతను జోడించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా విద్యార్థులందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించవచ్చని అన్నారు. రాష్ట్రంలో వైద్య విద్య బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

DESK

VIVEK ESI HOSPITAL MEDICINES

ఈ ఎస్ఐ ఆస్పత్రుల్లో డిమాండు కు తగ్గట్టు మందులను అందుబాటులో ఉంచాలని కార్మిక సంక్షే మం, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని కొన్ని ఈ ఎస్ ఐ ఆస్పత్రుల్లో మందుల కొరత ఉందనే ఫిర్యాదులున్నాయని. ఇకపై ఇలాంటి పరిస్థితి పునరావృతం కావొద్దని స్పష్టం చేశారు. ఔషధాల పంపిణీ విషయంలో వ్యూహాత్మక కార్యాచరణ రూపొం దించి అమలు చేయాలని మంత్రి సూచించారు. ఆయన నిన్న సచివాలయంలో ఈఎస్ఐ ఆస్పత్రుల పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

DESK

నో హెల్మెట్ – నో పెట్రోల్

ద్విచక్ర వాహనదారులు స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పక ధరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్.పి మహేష్ పి గీతే తెలిపారు. హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ పోయకుండా అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం గురించి వేములవాడ రూరల్ ఎస్.ఐ. వెంకట రాజం ఆకాశవాణితో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ వేములవాడ రూరల్ ఎస్.ఐ వెంకటరాజం)

పిసిటి రాజన్నసిరిసిల్ల

MNCL JATARA

మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఈ నెల 30 నుంచి 3 రోజుల పాటు జరిగే గాంధారి మైసమ్మ జాతరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీవో శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతర కు తెలంగాణ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

పీటీసీ మంచిర్యాల జిల్లా....

OPERATION SMILE ON BKGM

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆపరేషన్ స్మైల్ లో భాగంగా ఇప్పటి వరకు 25 మంది పిల్లలను సంరక్షించటం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. బాల కార్మికుల నిర్మూలన

లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.

PTC-B. KGM

KODANDA REDDY

దక్షిణ భారతదేశంలో వ్యవసా య ప్రధానమైన తెలంగాణ రాష్ట్రానికి నాసిక్ లోని సహ్యాద్రి ఫారమ్స్ సహ కారం అవసరమని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. నాసిక్ లో పర్యటిస్తున్న కమిషన్ బృందం  నిన్న  పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి పంటల సాగు విధానం, పెట్టుబడి, మార్కెటింగ్, లాభనష్టాలపై వివ రాలు తెలుసుకుంది.

DESK

JH PEDDAMA TALLI RADHOTSAVAM

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయం రథోత్సవాలు రేపటి నుంచి నాలుగు రోజుల పాటు జరుగుతాయి. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 25వ తేదీ  సాయంత్రం 6 గంటలకు పెద్దమ్మ వారి ఉత్సవమూర్తిని రథంపై ఊరేగించనున్నారు.

DESK

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.